




# DD9 వార్త

తెలుగు దినపత్రిక


## అగడ పవర్ ఫుల్ లుక్‌లో కామాక్షి భాస్కర్ల




సంపుటి : 02 సంచిక : 278 హైదరాబాద్, మే, శుక్రవారం 08, 2026 పేజీలు : 06 వెల : 3.00

# ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు..

భూ యాజమానులకు స్పష్టమైన హక్కులు

పేదలకు భద్రమైన భవిష్యత్తు కల్పన

పేదల గృహ భద్రతే ప్రభుత్వ ప్రధాన సంకల్పం

సమన్వయం, పారదర్శకతతో సంక్షేమ పథకాల అమలు

ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం లక్ష్యం



**హైదరాబాద్, (డిడి9 వార్త):** ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూ యాజమానులకు తమ భూమిపై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇల్లు, భూమి ప్రతి ..మిగతా 2లో

# బీజేపీ vs బీఆర్ఎస్

## హుజూరాబాద్‌లో తీవ్రమైన ఘర్షణ

బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి

కార్యాలయంపై దాడికి భాజపా శ్రేణుల యత్నం

అప్రమత్తమైన పోలీసులు అడ్డుకున్న పరిస్థితి

పలువురు భాజపా కార్యకర్తలు అదుపులోకి

బీఆర్ఎస్ శ్రేణులను క్యాంపు కార్యాలయంలోనే నిర్బంధం

ఇరు వర్గాల మధ్య పరస్పరం కర్రల విసుర్లు

ప్రాంతంలో భారీగా పోలీసుల మోహరింపు

ఉద్రిక్తతతో హుజూరాబాద్‌లో ఆందోళన వాతావరణం

**కరీంనగర్, (డిడి9 వార్త):** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో భాజపా, భారత రాష్ట్ర సమితి కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద ఇరు పార్టీల శ్రేణులు ఎదురెదురుగా నిలవడంతో ఉద్రిక్తత తారస్థాయికి చేరింది. స్థానిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో భాజపా కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేసేందుకు దూసుకొచ్చినట్లు సమాచారం. పరిస్థితిని ముందుగానే అంచనా వేసిన పోలీసులు వెంటనే అప్రమత్తమై భాజపా శ్రేణులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో పలువురు కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.

ఇక ఉద్రిక్త పరిస్థితులు మరింత విషమించకుండా ఉండేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనే పోలీసులు నిర్బంధించారు. అయినప్పటికీ ఇరు పార్టీల కార్యకర్తలు పరస్పరం కర్రలు విసురుకోవడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఘటన సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు అదనపు పోలీసు బలగాలను మోహరించారు. ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు

నెల రోజులుగా వడ్లను కొనుగోలు చేయడం లేదని విమర్శ

తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని ఆరోపణ

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం

రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ

రైతుల గుండెలు వడ్ల కుప్పల వద్దనే ఆగిపోతున్నాయన్న ఆవేదన

రైతుల సమస్యలు రాజకీయ చర్చకు కేంద్రబిందువు

ధాన్యం కొనుగోళ్ల నిర్వహణపై ప్రభుత్వానికి సవాల్

రైతుల నమ్మకం నిలబెట్టుకోవడం అత్యవసరం



**హైదరాబాద్, (డిడి9 వార్త):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు గురువారం సందర్శించారు. నెల రోజులుగా వడ్లు కొనుగోలు చేయడం లేదని, తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని పలువురు రైతులు ఆయన ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో తడిసిన వడ్ల కుప్పలను పరిశీలించిన హరీశ్ రావు రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ..మిగతా 2లో

# డ్రగ్స్ కుటుంబాలను నాశనం చేస్తోంది

**తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్**

డ్రగ్స్ మహమ్మారి కుటుంబాలను నాశనం చేస్తోందన్న డీజీపీ

మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈగల్ ఫోర్స్ కృషి

ఇతర రాష్ట్రాలు, దేశాల్లోనూ ఆపరేషన్లు నిర్వహణ

డ్రగ్స్ సరఫరా లింకుల ఛేదనలో కీలక విజయాలు

సిబ్బంది కొరత మధ్యనూ మెరుగైన పనితీరు

నార్కోటిక్స్ విభాగాన్ని అభినందించిన డీజీపీ

జిల్లాల పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తం కావాలి

డ్రగ్స్ కట్టడిపై సమన్వయంతో చర్యల సూచన

కాలేజీ యాజమాన్యాల బాధ్యత పెరగాలన్న వ్యాఖ్య

యువతను మాదకద్రవ్యాల బారినుంచి కాపాడాలన్న పిలుపు



**హైదరాబాద్, (డిడి9 వార్త):** రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకుందని తెలంగాణ ..మిగతా 2లో

# పక్కా ప్లాన్ తో నాపై హత్యాయత్నం

కరీంనగర్ లో కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేసిన బీజేపీ శ్రేణులు

బండి సంజయ్ పై వ్యాఖ్యలతో భగ్గుమన్న బీజేపీ

కౌశిక్ క్యాంప్‌పై దూసుకెళ్లిన కార్యకర్తలు

కర్రలతో దాడులు.. రంగంలోకి పోలీసులు

హుజూరాబాద్‌లో ఉద్రిక్త పరిస్థితులు



**కరీంనగర్, (డిడి9 వార్త):** తెలంగాణ రాజకీయాల్లో మాటల యుద్ధం దాడుల వరకు వెళ్లింది. కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఉద్దేశించి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు జిల్లాలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. ఎమ్మెల్యే వైఖరికి నిరసనగా బీజేపీ శ్రేణులు ఒక్కసారిగా కౌశిక్ రెడ్డి క్యాంప్ కార్యాలయంపైకి దూసుకెళ్లారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై కౌశిక్ రెడ్డి చేసిన వ్యక్తిగత విమర్శలతో ఆగ్రహించిన బీజేపీ కార్యకర్తలు తొలుత కరీంనగర్‌లో ఆందోళనకు దిగారు. అక్కడ గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయం వద్ద ఉన్న కౌశిక్ రెడ్డి కారు అద్దాలను ధ్వంసం చేశారు. పరిస్థితి విషమిస్తుందని గ్రహించిన పోలీసులు, భారీ బందోబస్తు మధ్య కౌశిక్ రెడ్డిని అక్కడి నుంచి హుజూరాబాద్‌కు తరలించారు.

కౌశిక్ రెడ్డి హుజూరాబాద్ చేరుకున్నాక, అక్కడ కార్యకర్తలతో సమావేశమవుతుండగా బీజేపీ శ్రేణులు ఒక్కసారిగా ..మిగతా 2లో




## రైతు సంక్షేమంలో మేమే టాప్

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

బీఆర్ఎస్ చేయలేనిది రెండేళ్లలో చేశాం

బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై తుమ్మల విమర్శలు

రెండేళ్లలోనే రుణమాఫీ పూర్తి చేశామన్న వ్యాఖ్య

25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున లబ్ధి

రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు జమ చేశామన్న మంత్రి

రైతుబంధు తప్ప మిగతా పథకాలు నిలిచిపోయాయని విమర్శ

బీఆర్ఎస్ అహంకార వైఖరిని ప్రజలు తిరస్కరించారన్న తుమ్మల

తెలంగాణ రైతుల అప్పుల భారం తగ్గిందన్న మంత్రి

రైతు మేళాలో ప్రభుత్వ విజయాల ప్రస్తావన

# మహిళా సంఘాలకు రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు



**హైదరాబాద్, (డిడి9 వార్త):** మహిళా స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జీ) సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీలేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. మహిళా సంఘాలు తీసుకునే రూ.10 లక్షల వరకు బ్యాంకు రుణాలపై వడ్డీ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు.

మహిళా స్వయం సహాయక బృందాలకు సంబంధించిన బ్యాంకు వార్షిక రుణ ప్రణాళికను గురువారం ..మిగతా 2లో

ఎస్‌హెచ్‌జీలకు తెలంగాణ ప్రభుత్వ శుభవార్త

వడ్డీలేని రుణ పరిమితి రూ.5 లక్షల నుంచి పెంపు

ఇకపై రూ.10 లక్షల వరకు రుణ సౌకర్యం

బ్యాంకు రుణాల వడ్డీని ప్రభుత్వమే భరిస్తుంది

ప్రజాభవన్‌లో వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణ

కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క

2025-26లో రూ.25,228.89 కోట్ల రుణాల మంజూరు

వడ్డీ చెల్లింపులకు రూ.2,500 కోట్లు ఖర్చు

'మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి' నినాదంతో ముందుకు ప్రభుత్వం

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

# మోదీ హైదరాబాద్ పర్యటన షెడ్యూల్ ఖరారు

ఈనెల 10న నగరంలో ప్రధాని పర్యటన

మధ్యాహ్నం బేగంపేటకు చేరుకోనున్న మోదీ

హెచ్ఐసీసీలో అభివృద్ధి కార్యక్రమాలు

పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

హైటెక్ సిటీలో ఆస్పత్రి ప్రారంభం

పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ

సాయంత్రం గంటపాటు ప్రజలను ఉద్దేశించి ప్రసంగం



# ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు..

**మొదటిపేజీ తరువాయి**

కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీకని పేద వాడికి భద్రమైన భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద పేద కుటుంబాలకు వారి సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. సుమారు 4 లక్షల ఇళ్లను మంజూరు చేసి గృహ విప్లవానికి శ్రీకారం చుట్టామన్నారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై గురువారం హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారాలతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలులో క్షేత్ర స్థాయిలోని పరిస్థితులపై స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయంతో వ్యవహరించాలని, జిల్లా స్థాయిలో అధికార యంత్రాగమంతా సమన్వయంతో పని చేస్తే అక్కడికక్కడే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో అత్యధిక శాతం అధికారాలను కలెక్టర్లకే ఇచ్చామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ఇచ్చి, మొదటి బిల్లు వారి ఖాతాల్లో జమ అయిన లబ్ధిదారులందరికీ తదుపరి విడతల బిల్లులన్నిటిని సకాలంలోనే విడుదలయ్యేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎటువంటి అక్రమాలకు తావివ్వకుండా, పూర్తి పారదర్శకంగా జవాబుదారీ తనంతో పనిచేస్తూ అర్హులైన వారికే ఫలాలు దక్కేలా చూడాలని ఈ విషయంలో ఎక్కడ పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. ఇల్లు మంజూరైనా వివిధ కారాణలతో నిర్మాణాలను పూర్తి చేయని వారికి కూడా వెసులుబాటు కల్పించే యోచనలో ఉన్నామన్నారు. అలాగే డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణపు పనులు ఏ స్థాయిలో ఉన్నా, 20 వ తేదీలోగా లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని ఆదేశించారు.

**లక్ష కంటే ఎక్కువైతే మరో తహాశీల్దార్..**

అన్ని ప్రాంతాల్లో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. లక్షకు పైగా జనాభా ఉన్న మండలాల్లో, అవసరానికి అనుగుణంగా, అదనంగా మరో తహాశీల్దార్ ను నియమించనున్నామన్నారు. ఇందుకు సంబంధించిన జిల్లా కలెక్టర్లు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. రెవెన్యూ, అటవీ తదితర శాఖల మధ్య ఉన్న భూ వివాదాల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఉమ్మడిగా సర్వే చేయడమే మార్గమన్నారు. ఈ దిశలో మరింత వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అటవీ, రెవెన్యూ అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేనట్లుగా రెవెన్యూ విభాగంలో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చి ఆర్డీవోలకు విస్తృతమైన అధికారాలు కల్పించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా, ఇతర ప్రయోజనాలకు వీటిని వినియోగిస్తే అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.

రాష్ట్రంలో భూ పరిపాలనను బలోపేతం చేయడంలో భాగంగా సర్వే, సెటిల్మెంట్స్ మరియు భూ రికార్డుల శాఖ ద్వారా సమగ్ర సంస్కరణలు అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. భూ రికార్డుల్లో పారదర్శకత, ఖచ్చితత్వం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సమావేశాల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్గొండ ఇన్‌ఛార్జి మంత్రి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మోదీ హైదరాబాద్ పర్యటన షెడ్యూల్ ఖరారు

- **ఈనెల 10న నగరంలో ప్రధాని పర్యటన**
- **మధ్యాహ్నం బేగంపేటకు చేరుకోనున్న మోదీ**
- **బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో రాక**
- **హెచ్ఐసీసీలో అభివృద్ధి కార్యక్రమాలు**
- **పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**
- **హైటెక్ సిటీలో ఆస్పత్రి ప్రారంభం**
- **పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ**
- **సాయంత్రం గంటపాటు ప్రజలను ఉద్దేశించి ప్రసంగం**
- **సభ అనంతరం జామ్‌నగర్‌కు ప్రధాని ప్రయాణం**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 10న హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ ఖరారైనట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసభతో కూడిన ఈ పర్యటనకు నగరంలో విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు.

అధికారిక షెడ్యూల్ ప్రకారం ప్రధాని మోదీ ఆ రోజు మధ్యాహ్నం 2.50 గంటలకు బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి నేరుగా హెచ్ఐసీసీకి వెళ్లనున్నారు. హెచ్ఐసీసీలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు.

అనంతరం హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన ఓ ఆస్పత్రిని ప్రధాని ప్రారంభించనున్నారు. వైద్య రంగానికి సంబంధించిన కీలక కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొననున్నట్లు సమాచారం.

సాయంత్రం 6.30 గంటల నుంచి 7.30 గంటల వరకు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేస్తున్నారు.

సభ అనంతరం ప్రధాని మోదీ బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి గుజరాత్‌లోని జామ్ నగర్ కు పయనమవుతారు.



# రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. "వడ్ల కుప్పల వద్దనే రైతుల గుండెలు ఆగిపోతున్నా సీఎం రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు" అని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ కనిపించలేదన్నారు.

**ఉత్తమ్ వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధం..**

జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరుగుతున్నాయని చెప్పడం వాస్తవాలకు విరుద్ధమని హరీశ్ రావు ఆరోపించారు. "నేను ఏసీ గదిలో కూర్చొని మాట్లాడటం లేదు. రైతుల మధ్య నిలబడి వారి బాధలు వింటున్నా" అని అన్నారు.

**కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం..**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, మాయిశ్చర్ పరీక్షకు పది రోజులు, గన్నీ బ్యాగులకు మరో వారం, కాంటా పెట్టడానికి ఇంకో వారం పడుతోందని తెలిపారు. మిల్లులకు వెళ్లిన తర్వాత కూడా లారీకి 4 నుంచి 5 బస్తాల వరకు కటింగ్ పెడుతున్నారని ఆరోపించారు.

**అకాల వర్షా లతో రైతుల్లో ఆందోళన..**

అకాల వర్షాల నేపథ్యంలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్న ఆయన, చౌటుప్పల్ మార్కెట్‌లో వర్షం పడితే వడ్ల కుప్పలు నీట మునిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే మార్కెట్లకు లారీలు, గన్నీ బ్యాగులు పంపించి యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుబంధు, యూరియా, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్ రావు ఆరోపించారు. యూరియా అమ్మకాలపై నిషేధం విధించడం రాష్ట్ర ప్రభుత్వ మూర్ఖత్వానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.

**తరుగు పెడితే తోలు తీస్తా అన్న సీఎం ఎక్కడ?**

"తరుగు పెడితే తోలు తీస్తా అన్న సీఎం ఇప్పుడు రైతుల బస్తాలకు 23 కిలోల కోత పడుతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారు?" అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కానీ ప్రస్తుత ప్రభుత్వం కొనుగోళ్లు నిర్వహించలేక అబద్ధాలు చెబుతుందని హరీశ్ రావు విమర్శించారు.



# పక్కా ప్లాన్ తో నాపై హత్యాయత్నం

**మొదటిపేజీ తరువాయి**

క్యాంప్ కార్యాలయంలోకి చొచ్చుకొచ్చే ప్రయత్నం చేశారు. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన బీజేపీ కార్యకర్తలను కౌశిక్ రెడ్డి అనుచరులు కర్రలతో అడ్డుకున్నారు. పోలీసుల కళ్లముందే ఇరు వర్గాలు పరస్పరం దాడులు చేసుకోవడంతో పరిస్థితి అదుపు తప్పింది. బీఆర్ఎస్ శ్రేణులు కర్రలతో దాడి చేయగా, బీజేపీ శ్రేణులు ప్రతిదాడికి దిగాయి. పరిస్థితిని చక్కదిద్దేందుకు పోలీసులు రంగంలోకి దిగి కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేశారు. ఘర్షణకు కారణమైన బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు, బీఆర్ఎస్ కార్యకర్తలు బయటకు రాకుండా పోలీసులు క్యాంప్ కార్యాలయ గేట్లు వేసి లోపలే ఉంచేశారు. ఈ ఘటనపై పాడి కౌశిక్ రెడ్డి స్పందిస్తూ.. తనపై హత్యాయత్నం జరిగిందని, రాడ్లు, కత్తులతో దాడులు చేశారని ఆరోపించారు.

ప్రస్తుతం హుజూరాబాద్‌లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. రాజకీయ పక్షాల మధ్య నెలకొన్న ఈ ఉద్రిక్తతలతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. అధికార, ప్రతిపక్షాల మధ్య సాగుతున్న ఈ ఘర్షణలు జిల్లాలో శాంతి భద్రతలపై చర్చకు దారితీశాయి.

# డ్రగ్స్ కుటుంబాలను నాశనం చేస్తోంది

**మొదటిపేజీ తరువాయి**

డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోందని, ఈ దిశగా ఈగల్ ఫోర్స్, నార్కోటిక్స్ విభాగం సమర్థంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. "డ్రగ్స్ మహమ్మారి వల్ల ఎన్నో కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ నివారణకు ఈగల్ ఫోర్స్ విస్తృతంగా కృషి చేస్తోంది" అని డీజీపీ అన్నారు.మన ఈగల్ ఫోర్స్ రాష్ట్ర పరిమితులను దాటి ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో కూడా ఆపరేషన్లు నిర్వహించిందని తెలిపారు. డ్రగ్స్ సరఫరా ముఠాలకు సంబంధించిన పలు కీలక లింకులను ఛేదించామని చెప్పారు. మాదకద్రవ్యాల రవాణా, పంపిణీ వ్యవస్థపై కట్టుదిట్టమైన నిఘా కొనసాగుతోందన్నారు.



సిబ్బంది కొరత ఉన్నప్పటికీ నార్కోటిక్స్ విభాగం మంచి పనితీరు కనబరిచిందని డీజీపీ అభినందించారు. డ్రగ్స్ నియంత్రణ బాధ్యత కేవలం ప్రత్యేక విభాగాలకే పరిమితం కాకుండా జిల్లాల పోలీసు యంత్రాంగం కూడా మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.

కాలేజీలు, విద్యాసంస్థలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో అవగాహన పెంచడం, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం వంటి చర్యల్లో కాలేజీ యాజమాన్యాలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# మహిళా సంఘాలకు రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు

**మొదటిపేజీ తరువాయి**

హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ దాన కిషోర్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, బ్యాంకర్లు, స్త్రీ నిధి డిప్యూటీ ఎండీ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 202526 ఆర్థిక సంవత్సరంలో మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకు రూ.25,228.89 కోట్ల బ్యాంకు రుణాలు అందించినట్లు తెలిపారు. మహిళా సంఘాల రుణాలపై వడ్డీ చెల్లింపుల కోసం ప్రభుత్వం రూ.2,500 కోట్లు వ్యయం చేయనున్నట్లు వెల్లడించారు.

'మహిళా ఉన్నతితెలంగాణ ప్రగతి' అనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. మహిళలు పేదరికం నుంచి బయటపడినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు బ్యాంకుల సహకారం కీలకమని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ మహిళలకు ఉపాధి, వ్యాపార అవకాశాలు పెంచే దిశగా ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.

# ప్రారంభోత్సవానికే పరిమితమైన చలివేంద్రం..!

**బీర్కూర్, మే 07(డిడి9 వార్త):**

కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో వేసవి తాపాన్ని తగ్గించేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం మరుసటి రోజుకే నిర్లక్ష్యానికి గురైంది.కామప్ప చౌరస్తా సమీపంలో గ్రామ సర్పంచ్ ధర్మ తేజ ప్రారంభించిన ఈ చలివేంద్రం ప్రస్తుతం నీళ్లు లేక వెలవెలబోతోంది.ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న వేళ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం నిర్వహణ లేకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభోత్సవం రోజు మాత్రమే నీటి సౌకర్యం కల్పించి, తరువాత పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు.ప్రజలకు ఉపశమనం కలిగించాల్సిన సేవలు కేవలం ప్రారంభోత్సవాలకే పరిమితమవుతున్నాయా..? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చలివేంద్రాన్ని నిరంతరం నిర్వహించే బాధ్యత ఎవరిది..? నీటి సరఫరా ఎందుకు నిలిచిపోయింది..? అనే విషయాలపై అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.



# రైతు సంక్షేమంలో మేమే టాప్

- **వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**
- **బీఆర్ఎస్ చేయలేనిది రెండేళ్లలో చేశాం**
- **బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై తుమ్మల విమర్శలు**
- **రెండేళ్లలోనే రుణమాఫీ పూర్తి చేశామన్న వ్యాఖ్య**
- **25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున లబ్ధి**
- **రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు జమ చేశామన్న మంత్రి**
- **కేసీఆర్ హయాంలో పూర్తి స్థాయిలో రుణమాఫీ కాలేదన్న ఆరోపణ**
- **రైతుబంధు తప్ప మిగతా పథకాలు నిలిచిపోయాయని విమర్శ**
- **బీఆర్ఎస్ అహంకార వైఖరిని ప్రజలు తిరస్కరించారన్న తుమ్మల**
- **తెలంగాణ రైతుల అప్పుల భారం తగ్గిందన్న మంత్రి**
- **హనుమకొండ రైతు మేళాలో ప్రభుత్వ విజయాల ప్రస్తావన**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో పూర్తి చేయలేని పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలోనే అమలు చేసి చూపించిందని పేర్కొన్నారు. రైతుల కోసం తీసుకున్న నిర్ణయాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునిస్తున్నాయని తెలిపారు.

హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రైతు మేళాలో మంత్రి తుమ్మల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేశామని మంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఈ ప్రక్రియను పూర్తి చేయడం రైతుల పట్ల తమ నిబద్ధతకు నిదర్శనమన్నారు. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.21 వేల కోట్లను నేరుగా జమ చేశామని తెలిపారు. రైతులపై అప్పుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. గత ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ప్రకటించినప్పటికీ పదేళ్ల పాలనలో పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. రుణమాఫీ ప్రక్రియను ఐదేళ్లపాటు సాగదీయడంతో రైతులకు పెద్దగా ప్రయోజనం కలగలేదని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన మొత్తం వడ్డీలకు కూడా సరిపోని పరిస్థితి ఏర్పడిందన్నారు.

రైతుబంధు పథకం పేరుతో కేవలం ఒకే పథకాన్ని ప్రచారం చేసుకుని మిగతా రైతు సంక్షేమ కార్యక్రమాలను నిర్లక్ష్యం చేశారని తుమ్మల ఆరోపించారు. సాగునీరు, పంటల మద్దతు ధరలు, వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆశించిన స్థాయిలో పని చేయలేదన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో గత ప్రభుత్వం విఫలమైందని వ్యాఖ్యానించారు.

బీఆర్ఎస్ నాయకత్వం ప్రదర్శించిన అహంకార వైఖరిని ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదని మంత్రి అన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శించారు. అందుకే గత ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌కు అధికారం అప్పగించేందుకు రైతులు సిద్ధంగా లేరని తుమ్మల స్పష్టం చేశారు. ప్రస్తుతం తెలంగాణ రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోందని మంత్రి పేర్కొన్నారు. రైతుల అప్పుల భారం తగ్గిన రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతులకు తక్కువ వడ్డీ రుణాలు, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులు, మార్కెటింగ్ సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

రైతు మేళాల ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నామని తుమ్మల వెల్లడించారు. కొత్త సాంకేతికత, నాణ్యమైన విత్తనాలు, పంటల వైవిధ్యీకరణపై రైతులకు సూచనలు అందిస్తున్నామన్నారు. రైతు ఆదాయం పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.



వ్యవసాయ రంగం బలోపేతం అయితేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని మంత్రి అన్నారు. రైతు కుటుంబాలు ఆర్థికంగా ఎదిగితే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి రైతు కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులకు సంబంధించిన పలు స్టాళ్లు, వ్యవసాయ సాంకేతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.





# అభివృద్ధి చేసిన నాయకుడు మళ్లీ రావాలి...
# బోథ్‌కు మళ్లీ రాథోడ్ బాపురావు కావాలి

- **అభివృద్ధి చేసిన నాయకుడు మళ్లీ రావాలి... బోథ్‌కు మళ్లీ రాథోడ్ బాపురావు కావాలి**
- **ప్రజలు ఆశీర్వాదిస్తే అభివృద్ధికి దృష్టి సాధిస్తా**
- **మాట ఇచ్చితే నిలబెట్టుకునే నాయకుడు**
- **అభివృద్ధికి మారుపేరు మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు**

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : డిడి 9 వార్త న్యూస్**

తెలంగాణలోని బోథ్ నియోజకవర్గం రాజకీయాల్లో మళ్లీ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పేరు బలంగా వినిపిస్తోంది. గ్రామాల్లో, తండాల్లో, రైతు బజార్లలో, యువత సమావేశాల్లో "మళ్లీ రాథోడ్ బాపురావు రావాలి" అనే నినాదం పెరుగుతోందని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ముఖ్యంగా గిరిజన వర్గాలు, రైతులు, నిరుద్యోగ యువతలో ఆయనకు మద్దతు మళ్లీ పెరుగుతున్నట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో రాథోడ్ బాపురావు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపారని స్థానికులు గుర్తుచేస్తున్నారు. గ్రామీణ రహదారులు, తాగునీటి సమస్యలు, గిరిజన తండాలకు విద్యుత్ సదుపాయాలు, పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన చురుకుగా వ్యవహరించారని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. "మాట ఇచ్చితే నిలబెట్టుకునే నాయకుడు" అనే పేరు ఆయనకు అప్పట్లో వచ్చింది అని పెద్దలు చెబుతున్నారు. ఇటీవల బోథ్ పరిసర గ్రామాల్లో జరిగిన అనధికార సమావేశాల్లో ప్రజలు బహిరంగంగానే తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారని సమాచారం. "ఇప్పటి నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే కనిపిస్తున్నార కానీ బాపురావు మాత్రం ఎప్పుడూ ప్రజల మధ్య ఉండేవారు" అని పలువురు యువకులు వ్యాఖ్యానించారు. రైతులు కూడా పంటల సమస్యలు, మార్కెట్ ఇబ్బందులు, సాగునీటి అంశాలపై గట్టిగా స్పందిస్తూ, తమ సమస్యలు వినే నాయకత్వం కావాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు కూడా బోథ్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. పార్టీ కార్యకర్తలు గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నారు. "ప్రజల ఆత్మగౌరవం కోసం, గిరిజన హక్కుల కోసం పోరాడే నాయకత్వం అవసరం" అని పార్టీ నాయకులు చెబుతున్నారు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, బోథ్‌లో వచ్చే ఎన్నికల సమయానికి పోటీ మరింత ఆసక్తికరంగా మారే అవకాశముంది. ముఖ్యంగా గిరిజన ఓటర్లు ఏ దిశగా మొగ్గు చూపుతారో అన్నది కీలకంగా మారనుంది. రాథోడ్ బాపురావు మళ్లీ యాక్టివ్ రాజకీయాల్లోకి వస్తారా? తెలంగాణ రక్షణ సేన పార్టీ తరఫున కీలక పాత్ర పోషిస్తారా? అనే అంశాలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. స్థానిక ప్రజలు మాత్రం ఒక్కటే. చెబుతున్నారు







## బోధన్ గోశాలకు పశుగ్రాసం అందజేసిన బీర్కూర్ యువకులు

**బీర్కూర్, మే 07(డిడి9 వార్త):**

కొద్ది రోజుల క్రితం బోధన్‌లోని ఏక చక్రేశ్వర గోశాల లో జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 15 వేల గడ్డి కట్టలు దగ్ధమైన విషయం తెలిసిందే.ఈ ఘటన గురించి గోసేవకుడు సితలే రమేష్ ద్వారా తెలుసుకున్న బీర్కూర్ గ్రామ యువకులు స్పందించి గోశాలకు పశుగ్రాసం సహాయం అందించారు. బీర్కూర్ గ్రామానికి చెందిన గోసేవ దాతలు పిట్లం అశోక్ (బంగారం), శశికాంత్ కలిసి సుమారు రూ.25 వేల విలువైన 350 గడ్డి కట్టలను బోధన్ ఏక చక్రేశ్వర గోశాలకు పంపించారు.ఈ సేవా కార్యక్రమంలో గోసేవకులు సితలే రమేష్, శశికాంత్, కిట్టు, మెకానిక్ నాగు, శేఖర్, జూకంటి మల్లేష్‌తో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు. గోశాలకు అవసర సమయంలో సహాయం అందించిన దాతలను గోసేవకులు అభినందించారు.



## సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం

**బీర్కూర్, మే 07(డిడి9 వార్త) :**

కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు నెమ్లి గ్రామంలో, అలాగే బీర్కూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాసురుల్లాబాద్ ఎస్సై రాఘవేందర్, బీర్కూర్ ఎస్సై వికె. రాములు పాల్గొని ప్రజలకు సైబర్ మోసాలపై పలు సూచనలు చేశారు.ప్రస్తుతం ఆన్‌లైన్ మోసాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలను ఎవరికీ తెలియజేయరాదని సూచించారు. సోషల్ మీడియా, ఫోన్ కాల్స్ ద్వారా వచ్చే మోసపూరిత లింకులను ఓపెన్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.సైబర్ నేరాలకు గురైన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి నేరాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.






## శాంతియుతంగా బక్రీద్ జరుపుకోవాలి : సీపీ సాయి చైతన్య

**బోధన్, నిజామాబాద్ జిల్లా, మే 07 (డీడీ9 వార్త)**

బక్రీద్ పండుగను జిల్లాలో శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య పిలుపునిచ్చారు. గురువారం బోధన్‌లోని లయన్స్ క్లబ్ హాల్‌లో ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పండుగ వేళ సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రార్థనా స్థలాల వద్ద భారీ బందోబస్తుతో పాటు సీసీ కెమెరాల నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ శుభం ప్రకాష్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా అటవీ అధికారి

**కామారెడ్డి, మే 07(డిడి9 వార్త):**

నీరజ్ కుమార్ టిబ్రీవల్ గురువారం ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఆసిఫాబాద్ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై కామారెడ్డి జిల్లా అటవీ శాఖ అధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు మొక్కను అందజేశారు. అనంతరం జిల్లాలో అటవీ సంరక్షణ, వనమహోత్సవ కార్యక్రమాల నిర్వహణ, వన్యప్రాణుల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.





## వర్షా కాల సన్నద్ధతపై జిల్లా స్థాయి సమీక్ష.. మే 18న ఫ్లడ్ మాక్ ఎక్సర్‌సైజ్

**కామారెడ్డి, మే 07(డిడి9 వార్త):**

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదల నివారణ, విపత్తు నిర్వహణ చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో రాష్ట్ర స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించింది .ఈ సమావేశంలో ఆశిష్ సాంగ్వాన్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని జిల్లాలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, వరదల సమయంలో సమర్థవంతమైన స్పందన, విపత్తు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. వర్షాకాల సన్నద్ధతలో భాగంగా జిల్లాలో 2026 మే 18న జిల్లా స్థాయి ఫ్లడ్ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మున్సిపల్ పరిపాలన, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా శాఖలతో పాటు ఇతర అత్యవసర సేవల విభాగాలు పాల్గొంటాయని చెప్పారు.ఈ మాక్ ఎక్సర్‌సైజ్ ద్వారా శాఖల మధ్య సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో స్పందన విధానాలు, ప్రజల తరలింపు ప్రక్రియ, రక్షణ చర్యలు, సహాయక కార్యక్రమాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, వరదల సమయంలో చేపట్టాల్సిన మొత్తం సన్నద్ధతను పరీక్షించనున్నట్లు తెలిపారు. ఫ్లడ్ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణ సమయంలో జిల్లా ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఇది ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించే సన్నద్ధత కార్యక్రమం మాత్రమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.



## ఫీజు బకాయల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలి : ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి

**కామారెడ్డి,మే 07(డిడి9 వార్త) :**

జిల్లా వ్యాప్తంగా పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో అధ్యాపకులు, కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వెంటనే బకాయిలు విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డాక్టర్ బాలు ఎమ్మెల్సీ కోదండరాం కు విజ్ఞప్తి చేశారు.మూడు సంవత్సరాలకు సంబంధించిన ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రతి నెల రూ.600 కోట్ల చొప్పున విడుదల చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు కేవలం రూ.1200 కోట్లు మాత్రమే విడుదల చేశారని, మిగిలిన బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ కోదండరాంను కోరినట్లు తెలిపారు. ఇటీవల ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన కోదండరాంకు టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. అలాగే కుంభాల లక్ష్మణ్ యాదవ్ గా నియామకమైన సందర్భంగా అభినందనలు తెలియజేశారు.






# సాలూర చెక్‌పోస్టును తనిఖీ చేసిన సీపీ

**బోధన్, నిజామాబాద్ జిల్లా, మే 07 (డీడీ9 వార్త) :**

బక్రీద్ పండుగను పురస్కరించుకుని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య గురువారం సాలూర మండల కేంద్రం సరిహద్దులోని అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మూగజీవాల అక్రమ రవాణా, వరి ధాన్యం తరలింపుపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో నిఘా పెంచాలని సూచించారు. తనిఖీల సమయంలో ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, సిబ్బంది తప్పనిసరిగా రిఫ్లెక్టర్ జాకెట్లు ధరించాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో చెక్‌పోస్టులు కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# బాన్సువాడలో అభివృద్ధి పనులకు పోచారం శ్రీనివాస్ రెడ్డి శ్రీకారం

- **రిజర్వాయర్ పనుల పరిశీలన.. కేజీబీవీ పాఠశాలకు భూమిపూజ.. లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

**3బాన్సువాడ, మే 07(డిడి9 వార్త) :**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి గురువారం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మొదటగా వర్ని మండలంలోని సిద్ధాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ పూర్తయితే పరిసర ప్రాంత రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.అనంతరం జకోర గ్రామ రైతు వేదికలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాన్సువాడ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు.తదుపరి కోటయ్య క్యాంపు గ్రామంలో రూ.84 లక్షల వ్యయంతో నిర్మించనున్న కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాల భవనానికి భూమిపూజ నిర్వహించారు. విద్యార్థినులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.అలాగే బాన్సువాడ పట్టణంలోని తన నివాసంలో బీర్కూర్ మండలానికి చెందిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల 31 మంది లబ్ధిదారులకు రూ.31,03,596 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.






# బోధన్ గోశాలకు పశుగ్రాసం అందించిన బరంగేడ్గి గ్రామ యువకులు

**బీర్కూర్, మే 07(డిడి9 వార్త):**

బోధన్ లోని ఏక చక్రేశ్వర గోశాలలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో పశుగ్రాసం దగ్ధమైన విషయం తెలుసుకున్న బరంగేడ్గి గ్రామ యువకులు, గో సేవకులు సేవా కార్యక్రమానికి ముందుకొచ్చారు. గో సేవకుడు సితలే రమేష్ ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ యువకులు గురువారం బోధన్ ఏక చక్రేశ్వర గోశాలకు సుమారు రూ.5 వేల విలువ చేసే పశుగ్రాసం (గడ్డి కట్టలు) పంపించారు. ఈ సందర్భంగా గో సేవకులు, గో సేవాదాతలు గుర్ల సతీష్, మేత్రి గంగారాం, లక్కపల్లి పోచుగౌండ, ఇందుర్ ప్రవీణ్ యాదవ్, నాచారం లింగం, సితలే రమేష్ తో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

**బోధన్, నిజామాబాద్ జిల్లా, మే 07 (డీడీ9 వార్త) :**


వాతావరణంలో మార్పులు వల్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతాంగం అప్రమత్తంగా ఉండాలని సాలూర మండల వ్యవసాయ అధికారి శ్వేత గురువారం ఒక ప్రకటనలో సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం తడవకుండా ఉండేందుకు రైతులు, నిర్వాహకులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ధాన్యం రాశులను ఎత్తైన ప్రాంతాల్లో ఉంచి, టార్పాలిన్లతో పటిష్టంగా కప్పి ఉంచాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిడుగులు పడే ముప్పు ఉన్నందున పంట పొలాల్లో ఉన్నవారు చెట్ల కింద ఉండవద్దని, సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని హెచ్చరించారు. ఆపద సమయంలో అప్రమత్తంగా ఉండి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవాలని కోరారు.

# వేసవిలో పశువుల సంరక్షణపై అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ

**కామారెడ్డి, మే 07(డిడి9 వార్త) :**

తెలంగాణ ప్రభుత్వం వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వేసవిలో పశువుల సంరక్షణ, యాజమాన్యంపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఆశిష్ సాంగ్వాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. వేసవి కాలంలో పశువులకు తగిన ఆహారం, తాగునీరు, నీడ, ఆరోగ్య సంరక్షణ చర్యలపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా 2026 మే 8న జిల్లాలో పశువుల ఆరోగ్య శిబిరాలు, మేలుజాతి పశువుల అభివృద్ధి, కృత్రిమ గర్భాధానం, పశు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# పోలీసుల సంక్షేమమే మా ప్రాధాన్యం : సీపీ సాయిచైతన్య

- **ఎండల నుంచి ఉపశమనానికి 'మిస్ట్' యంత్రాలు**
- **సిబ్బందికి అండగా నిలుస్తాం.. కోర్టు సర్కిల్ వద్ద ప్రారంభించిన పోలీస్ కమిషనర్**

**నిజామాబాద్ జిల్లా, మే 07 (డీడీ9 వార్త) :**

నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ ప్రజలకు సేవలందించే పోలీసు సిబ్బంది సంక్షేమమే తమ ప్రాధాన్యమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య స్పష్టం చేశారు. నగరంలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, ట్రాఫిక్ ఐలాండ్ల వద్ద సిబ్బందికి చల్లదనాన్ని అందించేందుకు ఫాగింగ్ మిస్ట్ యంత్రాలను ఏర్పాటు చేశారు. గురువారం కోర్టు సర్కిల్ వద్ద వీటిని ప్రారంభించిన సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. వేసవి కాలంలో ఎండల వల్ల ట్రాఫిక్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను తాము గుర్తించామని, ఈ మిస్ట్ యంత్రాల ద్వారా వాతావరణంలోని ఉష్ణోగ్రతను 3 నుంచి 4 డిగ్రీల వరకు తగ్గించి సిబ్బందికి ఎంతో ఊరటనివ్వవచ్చని తెలిపారు. సిబ్బందికి ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. సిబ్బంది కష్టాలను గుర్తించి ఈ యంత్రాల ఏర్పాటుకు సహకరించిన వాసవి క్లబ్ వారికి సీపీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మిస్ట్ యంత్రాల పనితీరును స్వయంగా పరిశీలించి, అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, అశోక్, సిబ్బంది అనిల్, రహీం, నరేష్, షాకీర్, గాంధీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# రెచ్చగొడితే చూస్తూ ఊరుకోవాలా?

- **అధికారం పోయినా అహంకారం తగ్గలేదు**
- **పదేళ్లు చేసిన అరాచకాలు మర్చిపోయారా?**
- **తెలంగాణలో దాడుల సంస్కృతిని మొదలుపెట్టిందే బీఆర్ఎస్**
- **శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదు**
- **కేంద్రమంత్రి బండి సంజయ్ కౌంటర్**




**కరీంనగర్, మే 07(డిడి9 వార్త):**

కరీంనగర్, హుజూరాబాద్‌లో ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతల వైఖరిని ఎండగట్టారు. ఎమ్మెల్యే కార్యాలయంపై దాడి జరిగిన విషయం తనకు కొంత ఆలస్యంగా తెలిసిందని వివరించారు. దాడులు చేయడం లేదంటే దౌర్జన్యాలకు దిగడం తమ సంస్కృతి కాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం అధికారం చేతిలో లేకపోయినా బీఆర్ఎస్ నాయకులు మితిమీరిన అహంకారంతో ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. తమ పార్టీ కార్యకర్తలకు సహనం ఉంటుందని పేర్కొంటూనే, ఆ ఓర్పును ఎవరైనా పిరికితనంగా భావిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బీఆర్ఎస్ శ్రేణులు తమ పద్ధతి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరికలు జారీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు చెబుతున్న నీతులు వింటుంటే విడ్డూరంగా ఉన్నదని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. పదేళ్ల కాలంలో ఆ పార్టీ సాగించిన అరాచకాలను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తు చేశారు. నాటి బీఆర్ఎస్ పాలన రజాకార్ల అరాచకాలను తలపించిందని విమర్శించారు. తెలంగాణలో దాడుల సంస్కృతిని మొదలుపెట్టిందే బీఆర్ఎస్ అని దుయ్యబట్టారు. గతంలో తాను చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ శ్రేణులు అనేక అడ్డంకులు సృష్టించారని వివరించారు. ఆ సమయంలో పదుల సంఖ్యలో కార్లను ధ్వంసం చేయడమే కాకుండా మహిళా కార్యకర్తలపై సైతం దాడులకు తెగబడ్డారని గుర్తు చేశారు. గతంలో చేసిన దౌర్జన్యాలను మర్చిపోయి ప్రస్తుతం సానుభూతి కోసం ప్రయత్నించడం హాస్యాస్పదమని బండి సంజయ్ పేర్కొన్నారు. ఎవరెలా ప్రవర్తిస్తున్నారో ప్రజలందరూ గమనిస్తున్నారని చెప్పారు. అహంకారపూరిత ధోరణిని వీడకపోతే భవిష్యత్తులో ఆ పార్టీ నేతలకు మరిన్ని ఇబ్బందులు తప్పవని హితవు పలికారు. హుజూరాబాద్ ఘటనను సాకుగా చూపి రాజకీయ ప్రయోజనం పొందాలని చూడడం సరికాదన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తేల్చి చెప్పారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమని కానీ దౌర్జన్యాలకు తావుండకూడదని హితవు పలికారు. బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం తమ కార్యకర్తలను నియంత్రించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధమైన పాలన సాగాలని బండి సంజయ్ ఆకాంక్షించారు.

# జనాభా గణన–2027 హౌజ్‌లిస్టింగ్ ఆపరేషన్స్‌పై వర్చువల్ సమీక్ష సమావేశం

**కామారెడ్డి, మే 07(డిడి9 వార్త):**




తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న జనాభా గణన-2027 దశ-I హౌజ్‌లిస్టింగ్ ఆపరేషన్స్ (హెచ్చెల్వో) కార్యక్రమం పురోగతిపై గురువారం సాయంత్రం వర్చువల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భారతి హోలీకేరి అధ్యక్షత వహించారు.ఈ వర్చువల్ సమావేశంలో ఆదిలాబాద్, కుమురం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్లు (పీకాస్)గా ఉన్న జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లు, మండలాలు, మున్సిపల్ కౌన్సిల్‌లు, సర్కిళ్లకు చెందిన ఛార్జ్ అధికారులు పాల్గొన్నారు.జరుగుతున్న హౌజ్‌లిస్టింగ్ కార్యకలాపాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతి, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జనాభా గణన-2027 కార్యక్రమాన్ని నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో డేటా సేకరణను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. మొబైల్ వ్యాన్ ద్వారా అన్ని మండలాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో విక్టర్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# అగద పవర్ ఫుల్ లుక్‌లో కామాక్షి భాస్కర్ల




ఉత్కంఠ రేపుతున్న అగద ప్రచార దృశ్యం
ప్రతి దృశ్యంలోనూ ఆకట్టుకున్న కామాక్షి నటన
అతీత శక్తుల నేపథ్యంలో ఆసక్తికర కథ
ఎంఎస్ రాజు దర్శకత్వంలో భయానక ఫాంటసీ చిత్రం
అగద చిత్రానికి ప్రధాన ఆకర్షణగా కామాక్షి
రహస్యత, భయం, ఉత్కంఠ మేళవించిన కథాంశం
పాత్రకు పూర్తి న్యాయం చేసిన కామాక్షి భాస్కర్ల
పొలిమేర తరువాత మరోసారి అదే శైలిలో కామాక్షి
సహజ నటనతో అంచనాలు పెంచిన కథానాయిక

ఎంఎస్ రాజు దర్శకత్వంలో సాయి కామాక్షి భాస్కర్ల , శ్రావణ్ రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన అగధ చిత్రం టీజర్ గురువారం విడుదలైంది. భయానక ఫాంటసీ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం ప్రచార దృశ్యం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది.

"ప్రకృతిని దాటి ఏర్పడే ఏ శక్తులనైనా మనం ఆత్మలని, ప్రేతాత్మలని నమ్ముతాం. ఈ విశ్వంలో ఇవి మాత్రమే కాదు, ఇంకా ఎన్నో అతీత శక్తులు దాగి ఉన్నాయి. కొన్ని రక్షించేవైతే, కొన్ని వేధించేవి" అంటూ కామాక్షి భాస్కర్ల చెప్పిన సంభాషణతో టీజర్ ప్రారంభమవుతుంది. మొత్తం ఒక నిమిషం నలభై నాలుగు సెకన్ల నిడివితో విడుదలైన ఈ ప్రచార దృశ్యం ఆరంభం నుంచి ముగింపు వరకు ఉత్కంఠను కొనసాగించింది.

ప్రతి దృశ్యంలోనూ కామాక్షి భాస్కర్ల ఎంతో శక్తివంతమైన హావభావాలతో కనిపిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె చూపులు, నటనలో కనిపించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా భయం, ఉత్కంఠ మేళవించిన కథలో ఆమె పాత్ర సినిమాకు ప్రధాన బలంగా కనిపిస్తోంది. కథనే నమ్ముకుని తెరకెక్కుతున్న చిత్రాలకు ప్రేక్షకుల ఆదరణ పెరుగుతున్న సమయంలో, భయానక-ఉత్కంఠభరిత చిత్రాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కామాక్షి భాస్కర్ల మరోసారి తనకు ఎంతో పేరు తీసుకొచ్చే పాత్రలో కనిపించి మెప్పించబోతుందనేది అర్థమవుతుంది.

పొలిమేర తరువాత తనకు కలిసొచ్చిన కథా విధానాన్ని వదలకుండా, అదే విజయ మార్గంలో ముందుకు సాగుతున్న తీరు ప్రశంసనీయం. ముఖ్యంగా పాత్రల ఎంపికలో ఎంతో జాగ్రత్త ప్రదర్శించే ఎంఎస్ రాజు , తన సినిమాల్లో నటీనటుల ఎంపిక విషయంలో ఎప్పుడూ రాజీ పడరనే విషయం ఆయన చిత్రాలను చూసిన ప్రతి ఒక్కరికి తెలిసిందే.

"దర్శకులు "అగద" చిత్రంలోని కీలక పాత్ర కోసం కామాక్షి భాస్కర్లను ఎంపిక చేయడం తో ఆ పాత్రకి కామాక్షి మాత్రమే సరైనది అని నమ్మినట్లు తెలుస్తుంది ఇప్పుడు నిరూపితమైంది. ఆ పాత్రకు కావాల్సిన భావోద్వేగం, రహస్యత, తెరపై ఆకట్టుకునే హావభావాలు అన్నీ కలిసినట్టుగా ఆమె కనిపించింది. ప్రచార దృశ్యంలో ఆమె సహజ నటన సినిమాపై అంచనాలను మరింత పెంచింది.

వృత్తి పరంగా వైద్యురాలైన కామాక్షి భాస్కర్ల, సినిమాలపై ఉన్న మక్కువతో సినీ రంగంలోకి అడుగుపెట్టి తన నటన తో ఆకట్టుకుని సహజ నటి గా గుర్తింపు తెచ్చుకుంది అనడంలో అతిశయోక్తి లేదు.ప్రారంభ దశలో వచ్చిన అవకాశాలను చిన్నవిగా భావించకుండా లఘు చిత్రాల్లో కూడా నటిస్తూ సినిమాపై తనకున్న గౌరవాన్ని నిరూపించుకుంది.


కేవలం కథానాయిక పాత్రలకే పరిమితం కాకుండా, తనకు వచ్చిన ఏ పాత్రనైనా పూర్తి నమ్మకంతో స్వీకరించి దానికి న్యాయం చేయగలననే ధైర్యంతో చేస్తూ ప్రేక్షకులుకు చేరువ అయ్యింది అలాగే ముందుకు సాగుతోంది. అదే ఆమెను ఇతర నటీమణుల నుంచి ప్రత్యేకంగా నిలబెడుతోంది.





ప్రియురాలు అనే సినిమాతో తెలుగు సినిమారంగంలో అడుగు పెట్టి మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్,మా ఊరి పొలిమేర,పొలిమేర 2, ఇట్లు మారేడుమిల్లి ప్రజానికం,రౌడీ బాయ్స్,విరూపాక్ష,మిక్సప్,ఓం భీమ్ బుష్,లైలా , షో టైమ్ , 12ఏ రైల్వే కాలనీ , డెకాయిడ్,మేన్షన్ హౌస్ మల్లేష్ వంటి వరుస చిత్రాలతో కామాక్షి భాస్కర్ల తన సినీ ప్రయాణాన్ని విజయపథంలో కొనసాగిస్తున్నారు





# బడ్జెట్ తెలిస్తే షాక్ అవ్వాల్సిందే.. రజనీకమల్ పారితోషకాలు కూడా నెక్స్ట్ లెవెల్‌లోనే



సూపర్ స్టార్ రజనీకాంత్ లోకనాయకుడు కమల్ హాసన్ కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన అనౌన్స్‌మెంట్‌ను KHxRK అనే వర్కింగ్ టైటిల్‌తో విడుదల చేశారు. నెల్సన్ దిలీప్ కుమార్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన బడ్జెట్‌పై ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దాని ప్రకారం ఈ చిత్రాన్ని ఏకంగా రూ.600 నుంచి రూ.700 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్నట్లు సమాచారం.

ఈ సినిమా కోసం కమల్ హాసన్ రూ.200 నుంచి రూ.220 కోట్ల వరకు పారితోషకం తీసుకోనున్నట్లు, అలాగే లాభాల్లో కూడా వాటా పొందనున్నట్లు తెలుస్తోంది. ఇక రజనీకాంత్ ఈ మూవీ కోసం రూ.180 నుంచి రూ.200 కోట్ల వరకు రెమ్యూనరేషన్ అందుకోనున్నట్లు సమాచారం. అలాగే దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ ఈ చిత్రానికి రూ.70 కోట్ల వరకు పారితోషకం తీసుకోబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇలా ప్రధానంగా ఈ ముగ్గురి పారితోషకాలకే భారీ మొత్తంలో ఖర్చు అవుతుండగా,

# నాని ఫ్యాన్స్‌కు నిరాశ.. 'బ్లడీ రోమియో' వాయిదా..




టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. శ్రీకాంత్ ఓదెల, సుజీత్, సీబీ చక్రవర్తి ఇలా సాలిడ్ లైనప్ సెట్ చేసుకున్నాడు. ఈ లైనప్‌లో ఉన్న మోస్ట్ అవేటెడ్ క్రేజీ యాక్షన్ ఫిలిం 'బ్లడీ రోమియో' ఇప్పుడు వాయిదా పడేలా కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం నాని నటిస్తున్న మరో భారీ ప్రాజెక్ట్ 'ది పారడైజ్' షూటింగ్‌లో జరుగుతున్న డిలే అని తెలుస్తోంది.

శ్రీకాంత్ ఒదెల దర్శకత్వంలో నాని నటిస్తున్న 'ది పారడైజ్' చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ముందుగా ఈ సినిమాను 2026 సమ్మర్‌లోనే విడుదల చేయాలనుకున్నప్పటికీ క్వాలిటీ విషయంలో రాజీ పడకూడదని మేకర్స్ దీనిని 2026 ఆగస్టు 21కి వాయిదా వేశారు. ప్రస్తుతం నాని తన పూర్తి కాల్ షీట్స్ ఈ సినిమాకే కేటాయించాల్సి రావడంతో సుజీత్ దర్శకత్వంలో రావాల్సిన 'బ్లడీ రోమియో' షూటింగ్ స్టార్ట్ అవడానికి మరింత ఆలస్యమైంది. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది ఆఖరిలో లేదా 2027లోనే 'బ్లడీ రోమియో' పట్టాలెక్కే అవకాశం ఉంది. మరోవైపు 'బ్లడీ రోమియో' ఆలస్యం కావడంతో దర్శకుడు సుజీత్ ఈ సినిమాను పక్కన పెట్టేసి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మోస్ట్ అవేటెడ్ మూవీ 'OG 2' స్క్రిప్ట్ పనులపై దృష్టి సారించారు. 'OG' హిట్ కావడంతో సీక్వెల్ కథను మరింత పకడ్బందీగా పవర్ ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం సుజీత్ ఈ స్క్రిప్ట్‌ను ఫైనలైజ్ చేసే పనిలో నిమగ్నమై ఉన్నా

# నిజమైన ధైర్యానికి నిశ్శబ్దమెక్కువ!

వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న చిత్రం 'భారత్ భాగ్య విధాత'. బాలీవుడ్ కథానాయిక కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటిస్తుంది. స్తవ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న చిత్రం 'భారత్ భాగ్య విధాత'. బాలీవుడ్ కథానాయిక కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటిస్తుంది. మనోజ్ తపాడియా దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ పెట్టింది కంగన. ''సాధారణ వ్యక్తుల అసాధారణ గాథ. భయం కంటే మానవత్వమే ఎత్తుగా నిలిచిన ఆ రాత్రి కథ. భారతదేశపు నిజమైన వీరుల అప్రకటిత గాథ.. 'భారత్ భాగ్య విధాత' జూన్ 12న థియేటర్లలోకి రాబోతుంద''నే వ్యాఖ్యల్ని జోడించింది. ఈ సందర్భంగా కంగన మాట్లాడుతూ.. ''నిజమైన ధైర్యం చాలా నిశ్శబ్దంగా ఉంటుంది. అది రంగంలోకి దిగి.. చేయవలసిన పనిని చేస్తుంది. ఉగ్రవాదానికి, ప్రాణాలకి మధ్య నిలబడిన సామాన్య ప్రజల ధైర్యం గురించే ఈ కథ. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు



# పాట వివాదం.. క్షమాపణ చెప్పిన నోరా ఫతేహి

కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాట వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే.. జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఎదుట గురువారం హాజరైన నటి నోరా ఫతేహి క్షమాపణ చెప్పారు. ఎవరినీ బాధపెట్టాలనే ఉద్దేశం తనకు లేదని, అయినా నటిగా బాధ్యతగా ఉండాలన్న విషయాన్ని గుర్తుచేసుకున్నారు. దిద్దుబాటు చర్యగా పలువురు అనాథ బాలికల చదువుకు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు.

ఈ వివాదానికి సంబంధించి బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ జాతీయ మహిళా కమిషన్‌కు లిఖిత పూర్వక క్షమాపణను ఇప్పటికే సమర్పించిన సంగతి తెలిసిందే. సామాజిక సంక్షేమం, మహిళా సాధికారిత దిశగా చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా, దిద్దుబాటు చర్యగా 50మంది ఆదివాసీ బాలికల విద్యకు ఆర్థిక సహాయం అందిస్తానని సంజయ్ దత్ హామీ ఇచ్చినట్లు ఎన్‌సీడబ్ల్యూ ఇటీవల ఓ ప్రకటనలో తెలిపింది.

ఈ చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్ కంపెనీ ప్రతినిధులు గౌతమ్ కె.ఎం, సుప్రీత్, గీత రచయిత రకీబ్ ఆలం, చిత్ర దర్శకుడు కిరణ్ కుమార్ అలియాస్ ప్రేమ్‌తో పాటు ఈ పాటకు సంబంధించిన ఇతర వ్యక్తులు కమిషన్ ముందు హాజరై, క్షమాపణలు తెలిపారు.

ధ్రువ సర్జా హీరోగా తెరకెక్కిన ఈ సినిమా ఏప్రిల్‌లో బాక్సాఫీసు ముందు కొచ్చింది. మూవీ రిలీజ్‌కు ముందే పాట వివాదంలో చిక్కుకుంది. ఈ



# అనిల్ రావిపూడి నెక్స్ట్ ప్రాజెక్ట్‌కు ఎవరు ఊహించని సంగీత దర్శకుడు?

టాలెంటెడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తన సినిమాల కోసం ఎప్పటికప్పుడు సంగీత దర్శకులను మారుస్తూ ఉంటాడు. కెరీర్ ప్రారంభంలో సాయి కార్తీక్‌తో కలిసి పని చేసిన ఆయన, ఆ తర్వాత పలు సినిమాలకు దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని తీసుకున్నారు. ఇక తాజాగా ఆయన దర్శకత్వంలో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు చిత్రాలకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. ఈ రెండు సినిమాలు మంచి విజయాలను సాధించడమే కాకుండా, సంగీతానికి కూడా మంచి ప్రశంసలు దక్కాయి. దాంతో అనిల్ రావిపూడి తదుపరి సినిమాకు కూడా భీమ్స్ కొనసాగుతారని చాలామంది భావించారు.

అయితే తాజా సమాచారం ప్రకారం ఆయన తన కొత్త ప్రాజెక్ట్‌కు సంగీత దర్శకుడిని మార్చినట్లు తెలుస్తోంది. విక్టరీ వెంకటేశ్, కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంగీత దర్శకుడిగా జీవీ ప్రకాష్ కుమార్ పేరు వినిపిస్తోంది. ఇప్పటికే అనిల్ రావిపూడి ఆయనతో సంప్రదింపులు జరపగా, జీవీ ప్రకాష్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. మరికొన్ని రోజుల్లో ఈ విషయంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ పనులు ఇప్పటికే పూర్తయినట్లు తెలుస్తోంది. సమ్మర్ పూర్తయిన వెంటనే రెగ్యులర్ షూటింగ్



# 80ల నాటి విజయనగరం కోసం ఏకంగా 24 భారీ సెట్లు!

టాలీవుడ్‌లో ప్రస్తుతం ప్రకంపనలు సృష్టిస్తున్న ప్రాజెక్ట్ పెద్ది. ఈ సినిమా గురించి బయటకు వస్తున్న ఒక్కో వార్త అంచనాలను ఆకాశానికి తీసుకెళ్తోంది, తాజాగా ఈ చిత్ర ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్ల పంచుకున్న విశేషాలు సినీ వర్గాల్లో సెన్సేషన్‌గా మారాయి. 70, 80ల నాటి నెటివిటీని వెండితెరపై పునఃసృష్టి చేసేందుకు చిత్ర బృందం ఎంతలా కష్టపడుతుందో ఆయన వివరించారు. సాధారణంగా ఏదైనా పీరియడ్ డ్రామా తీయాలంటే చాలా జాగ్రత్తలు తీసుకోవాలి అందుకే 'పెద్ది' విషయంలో మేకర్స్ ఎక్కడా రాజీ పడలేదు. ఈ సినిమా ప్రపంచాన్ని నిర్మించడం కోసం కేవలం ప్రీప్రొడక్షన్ పనులకే దాదాపు ఒక సంవత్సరం పాటు సమయం కేటాయించినట్లు అవినాష్ కొల్లా వెల్లడించారు. విజయనగరం జిల్లాలోని మారుమూల పల్లెటూళ్లలో 1970 - 80ల కాలంలో ఉన్న పరిస్థితులను కళ్లకు కట్టేలా చూపించడమే ఈ సినిమా ప్రధాన లక్ష్యం.

ఈ చిత్రానికి సంబంధించి అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. సినిమా కోసం ఏకంగా 24 భారీ సెట్లను రూపొందించారు. ఆ కాలం నాటి ఇళ్లు, వీధులు, వాతావరణం ప్రతిబింబించేలా ఈ సెట్లను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దారు. నేటి ఆధునిక కాలంలో ఆ పాత తరం నాటి 'రస్టిక్' లుక్‌ను తీసుకురావడం ఒక సవాల్‌గా అనిపించినా, విజువల్స్‌లో ఆ మ్యాజిక్ ఖచ్చితంగా కనిపిస్తుందని చిత్ర బృందం ధీమాగా ఉంది. విజయనగరం మట్టి వాసన, అక్కడి యాస, ఆ కాలం నాటి సామాజిక పరిస్థితుల నేపథ్యంలో సాగే ఈ కథ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందనడంలో సందేహం లేదు. ఆర్ట్ డైరెక్షన్ పరంగా అవినాష్ కొల్లా తీసుకున్న జాగ్రత్తలు, ఆ 24 భారీ సెట్లు సినిమా స్థాయిని ఎక్కడికో తీసుకెళ్తాయని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.




# ఆ పాత్రకు నేను సరిపోనని ముందే చెప్పా..

నేచులర్ బ్యూటీ సాయి పల్లవి రీసెంట్‌గా బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. అమిర్ ఖాన్ తనయుడు జునైద్ హీరోగా నటించిన 'ఏక్ దిన్' చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చి మొదటి షోతోనే నెగిటివ్ టాక్ తెచ్చుకుంది. ఈ చిత్రం డిజాస్టర్ అందుకోవడంతో సాయిపల్లవి బాలీవుడ్ ఎంట్రీపై కూడా విమర్శలు వచ్చాయి. అయితే.. ఈ సినిమాలో తన పాత్రకు తగిన న్యాయం చేయలేదని సాయి పల్లవి ముందే చెప్పిందట. అలాగే ఈ సినిమా ఎందుకు ఒప్పుకోవాల్సి వచ్చిందో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. 'ఏక్ దిన్ స్క్రిప్ట్ నాకు బాగా నచ్చింది. స్టోరీ చెప్పగానే ఓకే చెప్పేశాను. అయితే ప్రీమియర్ షో చూసిన తర్వాత ఈ పాత్రకు నేను సరిపోలేదని నాకు అనిపించింది. ఇదే మాట ఆమిర్ ఖాన్‌తో చెప్పా. 'ఈ పాత్రకు నన్ను కాకుండా మరొకరిని ఎంపిక చేసి ఉంటే బాగుండేదేమో. చురుగ్గా, హుషారుగా ఉండే కొత్త అమ్మాయిని ఎంపిక చేసి ఉండాల్సింది. వాళ్లు ఈ పాత్రకు బాగా న్యాయం చేసేవాళ్లు' అని నా మనసులో మాటను ఆమిర్‌తో చెప్పా.' అన్నారు. సినిమా డిజాస్టర్ కావడంతో సాయి పల్లవి కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

